11th YEAR ANNIVERSARY
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 58 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా శుక్రవారం 9 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 58 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, FRI 9 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



ప్రకటనకర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, శ్రేయాభిలాషులకు పెన్ పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 58 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా శుక్రవారం 9 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 58 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, FRI 9 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# అది పిచ్చి పని...

## అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

- అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం
- తొలిదశ భూములనే అభివృద్ధి చేయలేదని విమర్శ
- 50 వేల ఎకరాలకే లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్న
- చంద్రబాబు, ఆయన బినామీల కోసమే ఈ ప్లాన్ అని ఆరోపణ
- రాజధాని పేరుతో రైతులను వంచిస్తున్నారని వ్యాఖ్య




**పెన్ పవర్ డెస్క్:**అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు. తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమరావతిని జగన్ అడ్డుకోలేరు

- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- అవగాహన లేకుండా అమరావతిపై జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కూడా సున్నా అవుతాయని హెచ్చరిక
- మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- భూసమీకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు. "ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు

వివరాలు 7లో..



## తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలి

- టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మకు అత్యవసర శస్త్రచికిత్స
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి నారా లోకేశ్
- న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు తిలక్ వర్మ దూరం
- ప్రపంచకప్‌లోనూ ఆడటంపైనా నెలకొన్న సందేహాలు

**పెన్ పవర్ డెస్క్:**టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలని

వివరాలు 7లో..

## 'అన్వేష'తో 2026కి శ్రీకారం... మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో



- 2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
- ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా జుూా-చీ1 ఉపగ్రహ ప్రయోగం
- వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహం
- ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడా
- స్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ-ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శన

వివరాలు 7లో..

## ఖాళీ అవుతున్న హైదరాబాద్... కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



- సంక్రాంతి సెలవులకు సొంతూళ్లకు పయనమవుతున్న జనాలు
- జనసంద్రాన్ని తలపిస్తున్న రైల్వే స్టేషన్లు
- ఇప్పటికే 150 ప్రత్యేక రైళ్లను అనౌన్స్ చేసిన దక్షిణ మధ్య రైల్వే

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవు లు ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో నివసిస్తున్న

వివరాలు 7లో..

## టేస్ట్ చాలా బాగుంది...

### హల్వా రుచి చూసిన చంద్రబాబు

- గుంటూరు శివార్లలో సరస్ - డ్వాక్రా బజార్ ను సందర్శించిన చంద్రబాబు
- ఒక స్టాల్లో మాడుగుల హల్వాను రుచి చూసిన సీఎం
- ఇతర స్టాళ్లలోని ఉత్పత్తులను పరిశీలించిన వైనం

**పెన్ పవర్ డెస్క్:**గుంటూరు నగర శివార్లలో నిర్వహిస్తున్న 'సరస్ ఎగ్జిబిషన్ – అఖిల భారత డ్వాక్రా బజార్' ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈరోజు అక్కడకు వెళ్లిన ముఖ్యమంత్రి ప్రదర్శనలో భాగంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను స్వయంగా

వివరాలు 7లో..



## తిరుమల రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష..



**పెన్ పవర్ డెస్క్:**రథసప్తమి వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం ముస్తాబవుతోంది. జనవరి 25న జరగనున్న వేడుకల ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం (జనవరి 08) సమీక్షా సమావేశం నిర్వహించారు. వేడుకల వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే.. రథ సప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

వివరాలు 7లో..

## నేటి నుంచి పిఠాపురంలో పవన్ కల్యాణ్ పర్యటన... సంక్రాంతి సంబరాలకు శ్రీకారం

- పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడు రోజుల పర్యటన
- 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పేరుతో వేడుకలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- జిల్లాలో శాంతిభద్రతలపై అధికారులతో సమీక్షా సమావేశం
- మూడు రోజుల పాటు ఘనంగా తెలుగు సంస్కృతీ సంప్రదాయాల ప్రదర్శన



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఉప ముఖ్యమం త్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన సొంత నియోజకవర్గంలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (శుక్రవారం) మూడు రోజుల పాటు ఆయన పిఠాపురంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు, 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పేరుతో ముందస్తు సంక్రాంతి సంబరాలను

వివరాలు 7లో..



## అమెరికా నౌకలను ముంచేస్తాం... రష్యా ఎంపీ వార్నింగ్

- వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా
- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్
- ఇది సముద్రపు దొంగతనమంటూ రష్యా తీవ్ర విమర్శ
- వెనెజువెలాపై ఆంక్షల అమలులో భాగంగానే ఈ చర్య

**పెన్ పవర్ డెస్క్:**వెనెజువెలాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో

వివరాలు 7లో..

## డ్రగ్స్ దందా...

### కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష



- హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులు
- నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి
- ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు

వివరాలు 7లో..

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో పోలంరెడ్డి దినేష్ రెడ్డి భేటి

నెల్లూరు పెన్ పవర్ జనవరి 8.కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఏపి ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై వారు చర్చించుకున్నారు.



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।



## మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.- ఏపీయూడబ్ల్యూజే

పెన్ పవర్ నెల్లూరు బ్యూరో జనవరి 8మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి అని ఏపీయూడబ్ల్యూజేనేతలు అన్నారునెల్లూరు జిల్లా ఎన్టీవీ కోవూరు రిపోర్టర్ రాజశేఖర్ మృతిపై ప్రెస్ క్లబ్ లో సంతాపం తెలిపిన ఏపీయూడబ్ల్యూజే నేతలువిధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్ట్ కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల కోవూరు ఎన్టీవీ రిపోర్టర్ రాజాశేఖర్ హార్ట్ ఎటాక్ తో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన సంతాప సభను ప్రెస్ క్లబ్లో ఏపియూడబ్ల్యూజే నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడారు.. జర్నలిస్టు వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పదేళ్లపాటు ఎన్ టీవీలో రిపోర్టర్గా సేవలందించిన రాజశేఖర్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు.. కుటుంబాన్ని ఆదుకునేలా మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మంత్రి పొంగూరు నారాయణతో పాటు.. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామన్నారు. రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, జయప్రకాష్ మాట్లాడుతూ.. రాజశేఖర్ అకాల మరణం అందర్నీ బాధిస్తోందన్నారు. మంచి వ్యక్తిగా, అందరికీ సుపరిచితులుగా ఉన్న రాజశేఖర్ లేని లోటు తీరనిదన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో ఎన్టీవీ స్టాఫ్ రిపోర్టర్ వెంకట్ నారాయణ, జర్నలిస్టులు ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...

## వరకట్న వేధింపులపై సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే సత్వర పరిష్కారం - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

పెన్ పవర్ నెల్లూరు బ్యూరో జనవరి 8 ఎవరైనా వర కట్నం గురించి వారి స్వార్థం కోసం అన్యాయంగా ఉపయోగించుకోవడం, వేధింపులు,తీవ్ర ఇబ్బందులకు పెట్టడం వంటివి సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని సంబంధిత పోలీస్ సుపెరింటేటడెంట్ తో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని కలెక్టర్ వారి చాంబర్ లో వర కట్న నోరోధక చట్టం 1961 అమలుపై జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం జిల్లా మహిళా శిశు అభివృద్ధి అజేన్సి



ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐ.సి.డి.యస్ శాఖ , వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయ పరచుకోవాలన్నారు. ఎక్కడైనా బలవంతపు వివాహాలు, వరకట్న వేధింపులు జరుగుతున్నట్లు కమిటి మెంబర్ల దృష్టికి వచ్చినట్లయితే వాటిని కమిటి దృష్టికి తీసుకోవచ్చి నిరోధించాలన్నారు. వివాహ సమయంలో వధూ వరులకు వర కట్న నోరోధక చట్టం 1961పై అవగాహన కల్పించాలన్నారు. సహజంగా సమాజములో వివాహాలు అయిన పిదప ఇటువంటి సంఘటనలు జరుగుతుంటాయని, వాటిని నిరోధించే విధగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశములో ఐ.సి.డియస్. పి.డి, హేమా సుజన్, హైల్ద్ ప్రొటెక్షన్ అధికారి సురేష్, స్వచంద సంస్థల ప్రతినిధిలు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయంలో స్టోర్, అన్నదాన మండపాల తనిఖీలు

### భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదం అందించాలని చైర్మన్ సాయి ప్రసాద్ ఆదేశాలు

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , జనవరి ,08 :శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం చైర్మన్, బోర్డు సభ్యులు స్టోర్ భాగం, అన్నదానశీ మండపాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే భక్తులకు రుచికరమైన మంచి ఆహారం అందించాలని, శని ఆది సోమవారాల లో భక్తులు అధిక సంఖ్యలో ఇచ్చేస్తారని, వచ్చే ప్రతి భక్తులకు సంతృప్తికరంగా ఆహారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా స్టోర్ విభాగం అధికారి నాగభూషణం నాయక్ చైర్మన్ కు వివరిస్తూ ప్రతిరోజు సుమారు 5000 మంది భోజనం చేస్తున్నారని, శని, ఆది ,సోమ వారాల్లో భక్తులు అన్న ప్రసాదం కోసం అధిక సంఖ్యలో వస్తారని ఉదయం 11 గంటల నుంచి, సాయంత్రం నాలుగు గంటల వరకు ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు, బోర్డు సభ్యులు నాగరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్తకు రక్తదానం చేసిన జనసేన నాయకులు చందు

పలమనేరు,పెన్ పవర్,జనవరి 08,ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో కోలుకొంటున్న జనసేన పార్టీకార్యకర్తకు ఆపార్టీ మండల నాయకులు చందు రక్తదానం చేసి తన కార్యకర్తలపై తనకున్న అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు.అన్ని పార్టీలలో కార్యకర్తలను తన చుట్టూనే తిప్పుకొనే నాయకులను చూసిఉంటాం,కానీ అందుకు భిన్నంగా నాయకుడే స్వయంగా రక్తం ఇచ్చి,దీంతో 30సార్లు దానం చేయడం మరో విశేషం.మండలం లోని పత్తికొండ గ్రామానికి చెందిన కార్యకర్త కుప్పం పి.ఈ.ఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్త క్షేమసమాచారం తెలుసుకొని రక్తం అవసరం ఉందని తెలుసుకొని,స్వయంగా ఆయనే రక్తం ఇవ్వడమే కాకుండా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.మండలంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అధ్యక్షులు చందు అక్కడకు చేరుకుని, తనకు తోచిన సాయం చేస్తారని ఇప్పటికే మంచిపేరు ఉంది.

## ప్రధానమంత్రి మత్స్య సంపద పథకములను అమలు చేయాలి -జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల.



పెన్ పవర్ నెల్లూరు బ్యూరో జనవరి 8గురువారం హిమాన్షు శుక్లా,ఐ.ఏ.ఎస్. కలెక్టర్ అధ్యక్షతన 7వ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం యొక్క జిల్లా స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించడమయినది. ఈ సమావేశంలో డా॥ కె.శాంతి జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ ఎస్ ఈ ఇరిగేషన్, ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ, లీడ్ డిస్టిక్ మేనేజర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన్ కేంద్రము, ప్రొఫెసర్ మత్స్య కళాశాల తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వివిధ పథకములను అమలు చేయుటకు 560 లబ్ధిదారులను ఎంపిక చేయబడిన వారి యొక్క దరఖాస్తులను కమిటీ ఆధ్వర్యంలో చర్చించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆమోదించడమైనది. జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్యశాఖ అధికారి వారిని త్వరగతిన ఈ పథకములను అమలుపరచవలసినదిగా ఆదేశించడమైనది.

## చిత్తూరుజిల్లా కేంద్రానికి తరలిన టీడీపీ శ్రేణులు




పలమనేరు,పెన్ పవర్,జనవరి 08,
చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా గంగవరం మండలం లోని గంగ్రాజుపల్లె పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు బత్తిగౌడ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానికి గురువారం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. కాగా ఆయన ప్రమాణ స్వీకారం అనంతరం కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసి, అయనకు దుశ్శాలువ కప్పి,పూలమాలలు వేసి సన్మానించారు.ఇందులో మండలపార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ కుమార్ రెడ్డి,యూనిట్ ఇంచార్జి జయసింహ,నాయకులు సురేష్ నాయుడు, సుబ్బారెడ్డి,కృష్ణ,చంద్ర,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వైసిపి మున్సిపల్ నెల్లూరు ప్రధాన కార్యదర్శి మోర్ల భారత్ కుమార్ మాతృమూర్తి చిత్రపటానికి నివాళుర్పించిరు

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 8.
వైసీపీ మున్సిపల్ విభాగం నెల్లూరు ప్రధాన కార్యదర్శి మోర్ల భరత్ మాతృమూర్తి మరియు 18వార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి అత్తగారైన మోర్ల మోర్ల నాగభూషణమ్మ ఇటీవల మృతి చెందడంతో నేడు బుచ్చి మున్సిపాలిటీ పరిధిలోని స్వగృహానికి వెళ్లి నాగభూషణమ్మ చిత్రపటానికి నివాళులర్పించి ఉత్తరక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన..మాజీ మంత్రినల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులురెడ్డి గొల్లపల్లి విజయకుమార్ నియోజకవర్గ పరిశీలకులు కొందూరు అనిల్ బాబు , జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి కన్వీనర్లు షేక్ షాహుల్ చెర్లో సతీష్ రెడ్డి కాటంరెడ్డి నివీన్ రెడ్డి అత్తిపల్లి అనూప్ రెడ్డి మరియు వైసీపీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## యువతకు క్రీడా సామాగ్రి, దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ




నెల్లూరు పెన్ పవర్ జనవరి 8.బుచ్చి మండల యువకులకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలిబాల్ కిట్లు కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందజేత. యువతలో క్రమశిక్షణకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేవుట్ లోని ఆమె నివాసంలో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా బుచ్చిరెడ్డి పాళెం మండల యువతకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలీబాల్ కిట్లు మరియు కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదగగలరని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడా మైదానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. స్పోర్ట్స్ కిట్లు అందుకున్న యువకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అంగ వైకల్యంతో నడవలేని తనకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ అందించి జీవనోపాధికి దారి చూపారంటూ చంద్రశేఖర పురం గ్రామానికి చెందిన లాలం మాల్యాద్రి అనే దివ్యాంగుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మండల టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, సాగునీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణ, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, చేనేత సంఘం నాయకులు కె వి శేషయ్య తదితరులు పాల్గొన్నారు



# తిరుమల వెంకన్నపై కుట్ర..! భూమన గ్యాంగ్ నీచ రాజకీయాలు"

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

శ్రీకాళహస్తి , పెన్ పవర్ జనవరి, 08 :
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్త జనుల చేత పూజలందుకుంటూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలవబడుతున్న శ్రీవేంకటేశ్వర స్వామి వారి పైన మరియు వెంకన్న కొలువైయున్న తిరుమల పైన భూమన కరణాకర్ రెడ్డి మరియు అతని గ్యాంగ్ పగ పట్టిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.

తిరుమల లోని కౌస్తుభం గెస్ట్ హౌస్ వద్ద మద్యం బాటిళ్ల కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా వైసిపి కుట్ర వెలుగులోకి వచ్చిందని ఆరోపించారు. కావాలనే మద్యం బాటిళ్లు పెట్టించి, పథకం ప్రకారం ప్రచారం చేయించి, తద్వారా అటు టిటిడికి,ఇటు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా జగన్ రెడ్డి మరియు అతని ఆత్మ బంధువు భూమన కరుణాకర్ రెడ్డి చేసిన నీచమైన కుట్రను వెంకన్న భక్త సమాజం తరపున తీవ్రంగా ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కుట్రలో భూమన అనుచరుడు ఆళ్ళపాక కోటి, వైసీపీ కార్యకర్తలు మోహన్ క్రిష్ణ, నవీన్ ల పాత్రలను పోలీసులు నిర్ధారించారని, కావున ఈ కుట్రలో భూమన కరుణాకర్ రెడ్డి ప్రధాన సూత్రధారి అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

తమ ఎదుగుదలకు అడ్డు పడిన రాజకీయ ప్రత్యర్థులను తనకెంతో ఇష్టమైన ఫ్యాక్షన్ రాజకీయాలతో అంతం చేసుకుంటూ వచ్చిన అతి ప్రమాదకర క్రిమినల్ రాజకీయ నాయకుడు జగన్ రెడ్డి అని ఆరోపించారు.

తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రతను,వాటి సంపదను అడ్డదిడ్డంగా దోచుకున్న గజదొంగల నాయకులు జగన్



రెడ్డి, సుబ్బారెడ్డి మరియు కరుణాకర్ రెడ్డి అని, కలియుగ దైవమైన వెంకన్న స్వామితో చెలగాటమాడటమే రాజకీయమా ? హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ధర్మంపై దాడి చేయడం ధర్మమేనా ? ఇలా ఇతరులకు చెడ్డపేరు తీసుకురావాలని పదేపదే హిందూ ఆలయాలపైన,సనాతన ధర్మం పైన ఇటువంటి అనైతిక దాడులు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

ఇప్పటివరకు జగన్ రెడ్డి ఆడిన అత్యంత జుగుప్సాకరమైన, క్రూరమైన రాజకీయ ఆరోపణల వికృత ఆటను ఒకసారి గమనిస్తే... పింక్ డైమండ్ కథ,తిరుమలలో అన్యమత సంస్కృతి, ఏడుకొండల స్వామి అన్నప్రసాదాలలో కల్తీ, లడ్డూ ప్రసాదాలలో వాడే నెయ్యి వగైరా వస్తువులు కల్తీ, హుండీ లెక్కింపు జరిగే పరకామణిలో చోరీ...ఇలా ఎన్నో దురాగతాలకు పాల్పడిన జగన్ రెడ్డి మరియు అతని ఆత్మ బంధువును తిరుమలలోకి ప్రవేశించకుండా బహిష్కరణ విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,మదనపల్లె తెలుగుదేశం పార్టీ నాయకుడు పాదయాత్ర నాగరాజు, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి, బిసి విభాగం నాయకులు గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా, మేధా, ప్రతిభ పోటీలు

పెన్ పవర్ 8.- నంద్యాల జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా ప్రతిభా పోటీలు శ్రీ రామకృష్ణ పిజీ కళాశాలలో ఘనంగా నిర్వహించడమైనదిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ వెంకటప్ప మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, కావున యువత వివేకానంద సందేశాలను స్ఫూర్తి గా తీసుకుని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు.రామకృష్ణ విద్యా సంస్థ ల చైర్మన్ రామకృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు, గుట్కా వంటి చెడు వ్యాసనాలకు ఆకర్షతులు కాకూడదని వాటివల్ల జాతి నిర్వీర్యం అవుతుందని, కావున దురవ్యాసనాలకు దూరం గా ఉండాలని పిలుపునిచ్చారు.సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ మై భారత్ పోర్టల్ లో ఉంచిన డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీ ని పరిశీలించి యువత, మేధావులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, యువజన సంఘాల సభ్యులు తమ సూచనలు, సలహాలు సెట్కూరు కార్యాలయ మెయిల్ ఐడి ఎవశింవ్ఎబతీబతీఏస్త్రఝఅశ్రీ.



ఎశీఎ కు పంపాలని తెలిపారు.పోటీల విజేతలు వక్తృత్వం 1) డి.జయలక్ష్మి 2) డి.దివ్య 3) వై. వర్షిత వ్యాస రచన 1) వి.శ్రావణి, 2) బి.ప్రణతి 3) డి.కౌసర్ డిబేట్ 1) రేవతి ప్రణవ సాయి 2) తేజదీప్ కుమార్ 3) రవికిరణ్ క్విజ్ 1) ఉషారాణి గ్రూప్, 2) మైథిలి గ్రూప్ 3) అశ్విత గ్రూప్ లకు జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలు బహుకరించడం జరిగినదిఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శ్రీ రాజు, బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లలిత, గణేష్ కమ్యూనిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ గారు, మాజీ జెడ్పీ సభ్యురాలు శ్రీమతి నారాయణమ్మ గారు, గణేష్ కమిటీ సభ్యులు శ్రీ శంకర్ గారు, న్యాయవాది శ్రీ రామచంద్రు జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకల నేపథ్యంలో పార్కింగ్, ట్రాఫిక్, భక్తుల సౌకర్యాలపై జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

శ్రీకాకుళం పెన్ పవర్ 8.రానున్న అరసవిల్లి రథసప్తమి వేడుకలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డి, ఐపిఎస్ సంబంధిత అధికారులతో కలిసి వేడుకలు జరగనున్న పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,వాహనాల మళ్లింపు,ప్రసాద విక్రయాలు కౌంటర్లు ఏర్పాట్లను 80 అడుగులు రహదారి, మిల్లు జంక్షన్,అయల ప్రధాన రోడ్డు మార్గాలు పరిసరాల్లో పార్కింగ్ నకు అనుకూలంగా ఉండే ప్రదేశాలను క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆలయ పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులు, భక్తుల రాకపోకలకు అనువైన మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు,వీఐపీలు వచ్చే రహదారి మార్గాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల మళ్లింపు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రద్దీ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే, ఆలయ పరిసరాల్లో ప్రసాదం విక్రయాల కోసం ఏర్పాటు చేయనున్న కౌంటర్లు,భక్తులు పాదరక్షలు ఉంచుకునేందుకు ప్రత్యేకంగా కేటాయించిన స్థలాలు,క్యూలైన్ నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై కూడా జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా, రద్దీ ఏర్పడకుండా స్పష్టమైన ప్రణాళికతో నిర్వహించాలని సూచించారు. ప్రధాన మార్గాల్లో వాహనాల ప్రవేశాన్ని నియంత్రిస్తూ అవసరమైన చోట్ల వాహనాలను మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, పార్కింగ్ ప్రదేశాల వద్ద తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ పోలీసులు





సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.అత్యవసర సేవల వాహనాలకు ప్రత్యేక మార్గాలు,కేటాయించాలన్నారు. అదేవిధంగా, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ నిఘా ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూభక్తులకు అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష, శ్రీకాకుళం టోన్ డీఎస్పీ వివేకానంద, ఎం.హెచ్.ఓ.(మున్సిపల్ ) సుధీర్, శ్రీకాకుళం రూరల్, రెండువ పట్టణ, ట్రాఫిక్, సీసీఎస్ సీఐలు పైడిపు నాయుడు , ఈశ్వర రావు, రామారావు, సూర్య చంద్ర మౌళి, సంబంధిత పోలీసు అధికారులు, ట్రాఫిక్ అధికారులు, రెవెన్యూ, ఆలయ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రైతు సంక్షమమే కూటమి ప్రభుత్వ విధానం

కోవూరు పెన్ పవర్ 8.
బుచ్చిరెడ్డి పాళెం మండలంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణి.
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాను.
- పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు భద్రత.
- పట్టాదార్ పాస్ బుక్ పై గల క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చు.
- దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాం.
- గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేసాం.
- మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసి సన్నకారు రైతులను ఆదుకున్నాం.
- 80 లక్షలతో లేగుంటపాడు జమ్మిపాలం లింక్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తాం.
- 36 లక్షలతో లేగుంటపాడులో విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టబోతున్నాం.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ కార్యక్రమంలో కోవూరు తాసిల్దార్ వెంకటసుబ్బయ్య పెన్నా డెల్టా చైర్మన్ రాజగోపాల్ రెడ్డి జొన్నవాడ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి ఎంపీపీ తుమ్మల పార్వతుల తో పాటు సర్పంచ్ ఎంపిటీసీలు స్థానిక టిడిపి కష్టార్ కమిటీ ఇన్చార్జిలు పాల్గొన్నారు

# "శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి"

## - : శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌లో క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ డిమాండ్

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, జనవరి ,08 :శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాంతి భద్రతలు నశిస్తున్నాయి అంటూ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి, అంటూ భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం అఖండ భారతదేశం అంటూ నినాదాలు తీస్తూ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ స్థాపకులు పాస్టర్ సుందర్రాజు మాట్లాడుతూ ఇలా అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆమ్రోస్ పాస్టర్ మణి బాబు




పాస్టర్ యాంటీ కరప్షన్ డిస్టిక్ ప్రెసిడెంట్ లాలు రమేష్ రాజేంద్ర మిర్జాన్ సాహెబ్ అన్వర్ బాయ్ పాస్టర్ భాస్కర్ రావు రషీద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ లోని పెండింగ్ ప్రాజెక్టలు పూర్తి చేయాలి

ఎమ్మిగనూరు జనవరి 8 పెన్ పవర్ 8. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని ని జిల్లా చేయాలిఆర్ పి ఎస్ ఎఫ్ నూతన డివిజన్ అధ్యక్షులుగా రోషన్ ఎన్నికఈ రోజు ఆదోని లో స్థానిక ఆర్పిఎస్ఎఫ్ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ



రాయలసీమ లో ఎన్నో సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి అని దిని ద్వారా లక్షల ఎకరాలకి సాగినీరు అందించవచ్చని, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో సాగునీరు తాగునీరు లేక చాలా గ్రామాల్లో వేల కుటుంబాలు వలస వెళ్తున్నారని దీని ద్వారా విద్యార్థులు కూడా చదువుకుదూరమవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు . కర్నూలు జిల్లాలో అత్యధిక వెనుకబడిన ప్రాంతం కోసిగి కౌతాళం మండలాల్లో 30 కంటే తక్కువ అక్షరాస్యత ఉంది ఇవి దేశంలోనే తక్కువ అక్షరాశత నమోదైన మండలాలుగాఉన్నాయ్.పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాగా చేయాలని వారు అన్నారు.ఆర్ పి ఎస్ ఎఫ్ నూతన డివిజన్ అధ్యక్షులు గా రోషన్, కార్యదర్శి గా జయమూర్తి, డివిజన్ సభ్యులుగాచరణ్,లక్ష్మన్న,నవీన్, బాషా,ఆర్పీ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు ప్రదీప్ తదితరులు పాల్గున్నారు

# డిమాండ్లు పరిష్కరించే అంతవరకు ఉద్యమం ఆగదు

## -సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర....

పత్తికొండ పెన్ పవర్ 8.
పత్తికొండ:పత్తికొండ పట్టణంలోని స్థానిక కే డి సి సి బ్యాంక్ ఎదురుగా సహకార సంఘం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర, సిపిఎం అనుబంధ సంఘం ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి.కాశన్న, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కరించే అంతవరకు ఉద్యమం ఆగదని వారు ఘాటుగా స్పందించారు. దేవుడు కరుణించిన పూజారి కనికరించలేదన్న చందంగా బుధవారం కో-ఆపరేటివ్ మినిస్టర్ అచ్చం నాయుడు చర్చలకు పిలిచినా ఆర్ సి ఎస్ కమిషనర్ అహ్మద్ బాబు ఉద్దేశపూర్వకంగానే సెలవు పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు



ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాలుగవ రోజు దీక్షలో సహకార సంఘం ఉద్యోగులు గిరీంద్ర, మధు, రాజశేఖర్, యేసు ప్రవక్త, సతీష్, జి. రామకృష్ణ, ఆనందు, రమేష్, అనిల్, దీక్షలో కూర్చోగా వీరికి చక్రాల ఎంపిటిసి రాజు, కప్పే లింగన్న, సిఐటియు నాయకులు ఎం.రవిచంద్ర, రాముడు, పి.కాశన్న, పూలమాలవేసి దీక్షకు మద్దతు తెలిపారు. సాయంత్రం సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర వారికి తేనేటి జ్యూస్ ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉద్యోగులు రహంతుల్లా, గిడ్డయ్య ఏసు ప్రవక్త,మల్లికార్జున, చాంద్బాషా, శివ శంకర్ గౌడ్, రమణ, ఎర్రి స్వామి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మేలిగనూరులో వాల్మీకి బోయల శంఖారావం

**- 40 సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని అలుపెరుగని పోరాటం**

**- వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేంతవరకు పోరాటం ఆగదు**

**- రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న**



మంత్రాలయం:పెన్ పవర్ 8.

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం మేలగనూరు గ్రామంలో నది చాగి, మేలగనూరు గ్రామ వాల్మీకి నాయకులతో వాల్మీకి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నది చాగి మారెన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరము 2026లో మేలగనూరు రామలింగేశ్వర స్వామి గుడి దగ్గర వాల్మీకుల బోయల శంఖారావం సభతో పోరాటానికి నాంది పలుకుతున్నామని. ఇకనుంచి ఉద్యమాలను ఉధృతం చేస్తామని, గ్రామ గ్రామాన వాల్మీకి సభలు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండల స్థాయిలో మీటింగ్లు ఏర్పాటు చేస్తామని వాల్మీకుల అందరిని చైతన్య పరుస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో వాల్మీకుల చైతన్య సభ లు పెడతామని వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. ఇంతకుముందే 40 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు వాల్మీకి సింహగర్జన లు వాల్మీకి మహాసభలు,పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయాలను ఐక్యత పరిచి చైతన్యవంతం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కనుక ఈసారి తప్పకుండా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తారని వాల్మీకి బి లక్ష్మణ ఆశాభావం వ్యక్తం చేశారు.కానీ మన వంతు కృషి చేద్దామని త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని, ఉప ముఖ్యమంత్రి శ్రీ కె పవన్ కళ్యాణ్ ని కలిసి మాట్లాడదామని వాల్మీకి బి లక్ష్మన్నతెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించుట ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ కాదని శ్రీ వాల్మీకి బి లక్ష్మణ జోష్యం చెప్పారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న మాట్లాడుతూ మనమందరం ఐక్యమత్యంతో ఉండి పోరాటాలకు ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు.

ఇప్పటినుంచి ప్రతి గ్రామం ప్రతి మండలం ప్రతి నియోజకవర్గం లో వాల్మీకి బోయల సమావేశాలు ఏర్పాటు చేస్తామని అందరూ ఐక్యమత్యంతో ముందుకు ముందుకు వచ్చి పోరాటాన్ని ఉధృతం చేద్దామని తెలిపారు.



రాష్ట్ర నాయకులు లంకా రెడ్డి, నది సాగి మారన్న, నది చా గీ పకీరప్ప,కుంటనాల మారెప్ప, కాత్రికి చంద్ర, కుంభ లూరు మహాదేవ, మేలగునూరు వెంకటేశులు వాల్మీకుల సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో పోరాడటాన్ని ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సభకు నది చా గీ మేలగునూరు గ్రామ వాల్మీకి బోయ నాయకులు, వాల్మీకి బోయ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీ లో సంక్రాంతి సంబరాలు



కావలి, పెన్ పవర్ 8.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు మేరకు టిడ్కో గృహసముదాయాలలో సంక్రాంతి సంబరాలు"మన ఇల్లు -మన సంక్రాంతి" నినాదం తో కావలి పురపాలక సంఘం వారి యొక్క ఆధ్వర్యంలో నిర్వహించబడింది . లబ్దిదారుల యొక్క సహకారంతో కాలనీని శుభ్రం చేయడంతో పాటు లబ్దిదారులకు టీ,స్పూన్ నిమ్మకాయ ,మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయడం జరిగినది . లబ్దిదారులమధ్య స్నేహ పూరిత సంబందాలు మెరుగుపరచుకోవడమే కాక అంతరించి పోతున్న మన సంస్కృతి సాంప్రదాయాలు గుర్తు చేసుకోవడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ చూసించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,మెప్మాసిబ్బంది,వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్ర కు శుభాకాంక్షలు తెలిపిన పోకూరి రాంబాబు

కందుకూరు,పెన్ పవర్ 8. :,ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించబడిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని గురువారం కనిగిరిలో వారి నివాసంలో ఏపీఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్ పోకూరి రాంబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఈ డబ్ల్యా ఐడిసి డైరెక్టర్ గా నియమించబడ్డానని తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ఏపీఈడబ్ల్యుడిసి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న కొన్ని పనుల గురించి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి చర్చించారు.

# కలవళ్ళలో పారిశుద్ధ్య చర్యలు




వలేటివారిపాలెంపెన్ పవర్ 8. మండలం కలవళ్ళ పంచాయతీలో శానిటేషన్, ఓహెచ్ఎస్ ట్యాంక్ లను సుబ్ర పరిస్థితి క్లోరినేషన్ కార్యక్రమాలను చేపట్టారు. గురువారం ఎంపీడీవో వై శంకరరావు ఆధ్వర్యంలో గ్రామంలో పలు అంతర్గత రహదారులలో పారిశుద్ధ్య చర్యలు, వాటర్ టెస్టింగ్ చేశారు. పంచాయతీ పరిధిలోని ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు స్థానిక తాగునీటి బావిలో బ్లీసింగ్ కలిపి క్లోరినేషన్ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీడీవో శంకరరావు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు మోదేపల్లి లక్ష్మీనరసింహం మోదేపల్లి నారాయణ మోదేపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు శిబిరంపై దాడి

వలేటివారిపాలెం పెన్ పవర్ 8. సాయంత్రం 5:30 ఆ ప్రాంతంలో ఎస్ ఐ కోడి పందేలు ఆడుతు న్నట్లు సమాచారం రాగా, ఎస్ ఐ మరిడి నాయుడు సిబ్బందితో వెళ్లి, చుండి - కాకర్ల పాలెం గ్రామాల మధ్య పొలాల్లో కోడిపందేలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను, ఒక కోడి, మరియు 1,205/- రూపాయలు నగదు స్వాదినం చేసుకున్నారు. వారిని రేపు కోర్ట్ లో హాజరు పరుస్తారు. ఇంకొక ముక్య విషయం ఏమనగా,రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా, ఎవరయినా కోడిపందేలు గాని, పేకాటలు గాని ఆడిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో ఎస్ ఐ మరిడి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనమంతా ఆరోగ్యంగా ఉంటాం..-ఎంపీడీవో ఆర్ గంగాధర్

వెలిగండ్ల, పెన్ పవర్ 8.

పచ్చదనం పరిశుభ్రతల భాగంగా మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో గురువారం మండల ఎంపీడీవో ఆర్. గంగాధర్ గ్రామంలో పేడదెబ్బలను, మరియు సైడ్ కాలవలను పూడికలను తీయించి శుభ్రపరచడం జరిగినది. అలాగే ఇంటి పన్నుల కలెక్షన్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా ఎవరికి వారు మన ఇంటి తో పాటు మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉండే విధంగా తోడ్పాటు అందించాలని అప్పుడే మనమంతా ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ లక్ష్యంగా అధికారులంతా పనిచేయాలని ప్రజలు కూడా ప్రతి గ్రామాల్లో అధికారులకు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎన్ వినోద్,గ్రామ సర్పంచ్ పెద్దలు, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు, ఇంటూరి నాగేశ్వరరావు లకు పాలాభిషేకం




గుడ్లూరు, పెన్ పవర్ 8.

పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చి, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపినందుకు మండల కేంద్రమైన గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి పాలాభిషేకం చేసారు. పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చినందుకు మన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుకుంటూ పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలోకి మార్చేందుకు శాయ శక్తుల కృషి చేసినందుకు ఎమ్మెల్యేకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షలు అమరా మాల్యాద్రి, టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, ధామా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ రమణమ్మ, మద్దసాని కృష్ణ, జంపాల ప్రసాద్, తుమ్మలపెంట కొండయ్య, గోకరాజు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు

# విశ్వోదయలో 10వ తరగతి విద్యార్థుల ప్రగతి పరిశీలన.



కావలి, పెన్ పవర్ 8.;

స్థానిక డాక్టర్ లక్ష్మ కృష్ణారావు విశ్వో దయ బాలుర ఉన్నత పాఠశాలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి బండి.గోవిందయ్య విచ్చేసి పదవ తరగతి విద్యార్థులను పరిశీలించి వారికి స్లిప్ టెస్ట్ లలో వచ్చిన మార్కులను వారి పురోభివృద్ధిని గురుంచి ఆరా తీసి సంక్రాంతి సెలవుల సమయంలో హాస్టల్ విద్యార్థులందరూ ఇంటిదగ్గర సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగపరుచుకోవాలని, ధైర్యం విడనాడకుండా ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరమైన పోటీ మధ్య పరీక్షలు రాసి విజయం సాధించాలని ఉద్ఘాటించారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన ప్రతి ఒక్కరికి తన సొంత నిధుల నుండి 5వేల రూపాయల చొప్పున ఇవ్వగలనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం.ఎన్ ద్వారకానాథ్ చౌదరి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కావలి అభివృద్ధికి అమరావతిలో మూడు రోజులుగా బిజీగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

**-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన కావలి ఎమ్మెల్యే...... పంచాయతీరాజ్ రోడ్లపై వినతి..**

**-కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**




కావలి పెన్ పవర్ 8.

కావలి నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని గత మూడు రోజులుగా అమరావతిలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి.నియోజకవర్గానికి అవసరమైన పలు అభివృద్ధి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ఈ క్రమంలో ఈరోజు అమరావతి సెక్రటేరియట్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.కావలి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పలు రోడ్ల అభివృద్ధి పనులపై వివరమైన వినతిపత్రాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అందజేశారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా రోడ్ల అభివృద్ధి అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు.పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న రహదారుల అభివృద్ధి జరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూరుతుందని తెలిపారు.ఈ విషయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ, కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం తప్పకుండా అందుతుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజల తరపున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు...

# ముందస్తు సంక్రాంతికి ముస్తబు అవుతున్న జేగురుపాడు.



కడియం పెన్ పవర్ 8.

తెలుగు రాష్ట్రాలలో పల్లెసీమలకు,సంక్రాంతి పండగ ముఖ్యమైనది. మహానగరాలు, పట్టణాల్లో ఉద్యోగాలు రీత్యా తరలివెల్లినవాళ్ళు, తిరిగి సొంత గ్రామానికి వచ్చేవారు, అత్తవారింటి కి వచ్చే అల్లుళు ళ్ల లతో సంక్రాంతికి గ్రామాలు సందడిగా ఉంటాయి. ముందస్తుగా ఈవారం రోజులు కుటుంబస్థులతో సందడిగా వుంటూ పుట్టిపెరిగిన గ్రామాన్ని అంతటిని తిరుగుతూ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడుపుదామని కొండంత ఆశలతో స్వగ్రామానికి వచ్చే గ్రామస్థులకు పరిశుభ్రమయిన గ్రామంగా స్వాగతం పలకటానికి,గ్రామాన్ని అందంగా, పరిశుభ్రంగా తీర్చి దిద్దటానికి జేగురుపాడు గ్రామ పంచాయతీ ముందస్తు సన్నాహాలు చేస్తున్నది. ఈ సంక్రాంతి పండగకు స్వాగతం పలకటానికి కడియం మండలం జేగురుపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ కార్యదర్శ అయినవిల్లి శ్రీనివాస్ లు పారశుధ్య కార్మికులతో వీదులను శుభ్రంచేయుస్తున్నారు. పార్కులను అందంగా తీర్చి దిద్దుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ చంద్ర స్టాలిన్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని, అలాగే ప్రతి మనసుల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కావలి అభివృద్ధిపై మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్‌ను కలిసిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

కావలి, పెన్ పవర్ 8.

కావలి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కావలి శాసనసభ్యులుకావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈరోజు అమరావతిలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ,సంక్షమ శాఖ,నెల్లూరు జిల్లా ఇంచార్జి మంత్రి, ఎన్.ఎండీ.ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలనుమంత్రిదృష్టికి తీసుకెళ్లారు.కావలి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు ఉపయోగపడే పథకాల అమలు వంటి అంశాలపై ఎమ్మెల్యే మంత్రి పరూఖ్ తో విస్తృతంగా చర్చించారు.కావలి అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ,కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కావలి ప్రజలకు మేలు చేసే ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వ సహకారం అందుతుందని తెలిపారు.

# బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిడి

**- విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మ నాయక్**

**-10వ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ**

**-వెనుకబడిన విద్యార్థుల కోసం 'రెమెడియల్ టీచింగ్ణ ఉ వార్డెన్లకు కీలక ఆదేశాలు**

కందుకూరు, పెన్ పవర్ 8.

కందుకూరు పట్టణంలోని సాంఘిక సంక్షమ శాఖ బాలుర వసతి గృహం (నెం.1)ను ప్రకాశం జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మ నాయక్ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో కల్పించబడుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు మరియు పారిశుధ్యాన్ని ఆయన క్షణ్ణంగా పరిశీలించారు.క్షత్రస్థాయి పరిశీలన ఉ నాణ్యతపై సంతృప్తి తనిఖీలో భాగంగా డిడి వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని (ఉప్మా, చట్నీ) ఆయన స్వయంగా రుచి చూసి, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం టాయిలెట్లు, బాత్రూమ్‌ల నిర్వహణ, లైట్లు, ఫ్యాన్ల పనితీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రత్యేక నిఘా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిప్యూటీ డైరెక్టర్ కింది ముఖ్యమైన ఆదేశాలను జారీ చేశారు.నిరంతర పర్యవేక్షణ: విద్యార్థులు క్రమం తప్పకుండా హెూం వర్క్ చేస్తున్నారా? పాఠాలు అర్థం చేసుకుంటున్నారా? అనే అంశంపై వార్డెన్లు నిరంతరం నిఘా ఉంచాలి. 100 రోజుల ప్రణాళిక: 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన '100 రోజుల ప్రత్యేక ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలి.



రెమెడియల్ టీచింగ్: చదువులో వెనుకబడిన (ఏ బి సి డి (గ్రేడింగ్) విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి అందరితో సమానంగా ముందుకు తీసుకురావాలి.నైపుణ్యాభివృద్ధి: కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు.ఆరోగ్యం - పరిశుభ్రతే ప్రాధాన్యం వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థులకు కాచి వడపోసిన మంచినీటినే అందించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షమం, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. రమేష్ మరియు ఇతర వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ లబ్ధిదారుల ఒక్కరోజు అవగాహన సదస్సు

**- విశ్వకర్మ సదస్సులో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షలు చెన్నుపల్లికి ఘన సన్మానం..**

ఒంగోలు టౌన్, పెన్ పవర్ 8.

ప్రకాశం జిల్లా ఒంగోలు హెూటల్ కావేరి గ్రాండ్ లో గురువారం మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్గార గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (మీవీజు) వారు ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల ఒక్కరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రకాశం రీజియన్ ఞ. సత్యజిత్ హాజరై మాట్లాడుతూ. ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల ఒకరోజు ప్రోగ్రాంలొ భాగంగా లబ్ధిదారుల యొక్క సమస్యలను నివృత్తి చేసి. ప్రభుత్వ సంక్షమ పథకాలను బ్యాంకు ద్వారా అందిస్తున్న విషయాల గురించి క్లుప్తంగా తెలియపరిచారు.పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు ఏ సమస్య వచ్చినా స్వయంగా మమ్మల్ని సంప్రదించాలని తెలియపరిచారు. వీంఎవ డీఎఫ్ఓ ఆఫీస్ విశాఖపట్నం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సూా రెడ్డి మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ స్కీం లో 3 లెవెల్ క్లియర్ అయి వారి యొక్క మార్కెటింగ్ కెపాసిటీని పెంచడం కోసం. కేంద్ర ప్రభుత్వ అందజేస్తున్న వివిధ రకాల ఆర్థిక పథకాలను లబ్ధిదారులకు తెలియపరచి. దరఖాస్తుదారులందరికి మొత్తం ఇచ్చే విధంగా తగు సలహాలు సూచనలు అందించారు. మరి కొంతమంది వక్తలు పాల్గొని మాట్లాడుతూ. ఆర్థిక అక్షరాస్యత గురించి. పొదుపు ఇన్సూరెన్స్. ప్రతి ఒక్క వ్యక్తి విధిగ ద్వారా కలిగుండాలని అన్నారు. బ్యాంకుల ద్వారా ఆర్థిక సేవలు పొంది వారి జీవన విధానం మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి. ా చంద్రారెడ్డి అధ్యక్షత వహించగా. క్రూడీ జిల్లా మేనేజర్ వంశీకృష్ణ. ఫైనాన్షియల్ లెటర్ శ్రీ కౌన్సిలర్ డేనియల్.. చిన్నరాజా.ఞవీఖ పులి అచ్యుత. బీజేపీ పార్టీ నాయకులు.+ఎ శివారెడ్డి. సత్యనారాయణ విశ్వకర్మ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి. బీజేపీ పార్టీ ఓబిసిమోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బండి కట్ల శారద. మహిళా మండలిఅధ్యక్షులు. మేరీ గౌసియా.పాల్గొన్నా రు. ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలపై నివృత్తి చేసుకున్నారు.







# చక్కా కేశవను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు

కందుకూరు, పెన్ పవర్ 8. కందుకూరు పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా నియమితులైనందుకు డాక్టర్ చక్కా వెంకట కేశవరావుని ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించినారు. తనకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కేశవ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం చిన్న అల్లూరయ్య(జి సి ఏ), శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కోట నరసింహాశీ, ఆర్యవైశ్య నాయకులు, కోట కిషోర్ బాబు, రవ్వా శ్రీనివాసులు, తటవర్తి శివన్నారాయణ, మురారి శెట్టి స్వామి, దేసు శ్రీనివాసులు, దేసు వెంకటేశ్వర్లు, ఇన్నమూరి శీను, తటవర్తి జానమ్మ, కంకణాల వెంకటేశ్వర్లు, చీదెండ్ల కృష్ణ, ముక్కాల మయూరి, పేటేటి కృష్ణ, కోట వెంకటేశ్వర్లు(కెసిఆర్) ఇమ్మడి శెట్టి సుధాకర్, చిన్ని శ్రీనివాసులు, మురారిశెట్టి బాలాజీ, సమోసా శివ,కందుకూరు బుల్లి రాజు(రోహిత్) తదితరు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# కలవళ్ళ మెడికల్ క్యాంపు

వలేటివారిపాలెం పెన్ పవర్ 8. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలవళ్ళ సచివాలయంలో కలవళ్ళ గ్రామంలో పి హెచ్ సి డాక్టర్ ఎస్ శివ సిద్ధప్ప నాయుడు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది, అలాగే పారిశుధ్యం పైన మండల ఎంపీడీవో శంకరరావు ఆధ్వర్యంలో శానిటేషన్,వాటర్ టెస్టింగ్,అవన్నీ పరిశీలించడం జరిగినది,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.శివరామయ్య,సూపర్వైజర్ కె పద్మావతి జ్వరాలు,పరిసరాల పారిశుధ్య పైన ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి ఎం లు ఏఎన్ఎమ్ లు ఆశా కార్యకర్తలు కలవళ్ళ గ్రామంలో ఇంటింటికి,తిరిగి ఫీవర్ సర్వే,నిర్వహించి డాక్టర్ శివశత్రప్ప నాయుడు సమక్షంలో మెడికల్ క్యాంపు 55 మంది కి వారికి కావలసినటువంటి చికిత్స చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి,మహిళా పోలీస్ ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ రిపేర్ సర్వీసింగ్ నందు ఉచిత శిక్షణ

ఒంగోలు, పెన్ పవర్ 8.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత పురుషులకు సెల్ ఫోన్ రిపేర్ మరియు సర్వీసింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 19వ తేదీ నుండి ఫిబ్రవరి 18వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 19 ఏళ్ల నుండి 50 ఏళ్ల లోపు యువకులు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ 95733633141 ఫోన్ నెంబర్ ను సంప్రదించవలెనని కోరారు.

# 14వ తేదీనుండి జరిగే జాతీయస్థాయి ఎడ్ల పందెములకు దద్దాలను ఆహ్వానించిన తాటిపర్తి

కనిగిరి టౌన్, పెన్ పవర్ 8.

సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా గౌరవ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుభాశీస్సులతో యర్రగొండపాలెం లో నియోజకవర్గం శాసనసభ్యులు,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుండి జరుగు జాతీయ స్థాయి ఎడ్ల పందెములకు గురువారం కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ,ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తమ్ముడు తాటిపర్తి కిషోర్,స్టేట్ రైతువిభాగం సెక్రెటరీ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,వీరితోపాటుఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

**నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి.. తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన విద్యుత్ శాఖ మంత్రి**

కావలి, పెన్ పవర్ 8.



కావలి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండాలంటే కొత్త సబ్‌స్టేషన్ అత్యవసరమని వివరించారు.విద్యుత్ సరఫరాలో తరచూ జరుగుతున్న అంతరాయాల వల్ల గృహ వినియోగదారులు,వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు.కావలి నియోజకవర్గ అభివృద్ధికి విద్యుత్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ అంశాలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి తక్షణమే స్పందిస్తూ, కావలి నియోజకవర్గానికి సంబంధించిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైన ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు..

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం పరిశీలించిన సి ఐ మల్లికార్జున

గుడ్లూరు, పెన్ పవర్ 8.

గుడ్లూరు మండలం చెమిడిద పాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణాన్ని కంభం సీఐ మల్లికార్జున గురువారం రాత్రి సందర్శించారు. సిఐ మల్లికార్జునరావు కు, ఓగూరుకు చెందిన హరికృష్ణ లను ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు సాదరంగా ఆహ్వానించి స్వామివారి ప్రసాదాలను అందించారు. గతంలో గుడ్లూరు ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో ఆలయ నిర్మాణానికి మల్లికార్జున 10,116/రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనుల గురించి హనుమంతరావు వారికి వివరించారు.

# ప్రజల సమస్యలే అజెండా

**పాతపట్నం కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్,**

పాతపట్నం పెన్ పవర్ 8.జనవరి 08పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం ప్రజా పాలనకు నిదర్శనంగా నిలిచింది. నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీలకతీతంగా, పార్టీ రహితంగా ప్రజా సమస్యలపై దృష్టి సారించి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.పాతపట్నం నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఇంత విస్తృత స్థాయిలో ప్రజలతో నేరుగా మమేకమయ్యే కార్యక్రమం జరగడం ఇదే తొలిసారిగా కావడం గమనార్హం. గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు నిర్లక్ష్యానికి గురై "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా మారాయని ప్రజలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఎంజీఆర్ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ప్రజా దర్బార్కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకున్నారు. ముఖ్యంగా భూ వివాదాలు, రెవెన్యూ సంబంధిత సమస్యలు, రహదారుల దుస్థితి, విద్యుత్ కోతలు, తాగునీటి కొరత వంటి ప్రధాన అంశాలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. అదేవిధంగా రేషన్ కార్డుల మంజూరు, పింఛనుల మంజూరు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు, వృద్ధులు, వికలాంగులు,వితంతువులకు సంబంధించిన వ్యక్తిగత



ఫిర్యాదులు కూడా పెద్ద సంఖ్యలో అందాయి. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అందిన అర్జీలను 15 రోజుల్లో పరిశీలించి, వాటిపై తీసుకున్న చర్యలను దరఖాస్తుదారులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు కాలపరిమితితో పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఈ ప్రజా దర్బార్ సందర్భంగా నాటి జన్మభూమి కార్యక్రమాలు ప్రజలకు గుర్తుకు వచ్చాయని పలువురు పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్.టి. రామారావు ప్రజల వద్దకే పాలన తీసుకువెళ్లిన విధానాన్ని ఈ కార్యక్రమం మరోసారి గుర్తుచేసిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ ప్రజా దర్బార్లో రెవెన్యూ, విద్యుత్, ఆరోగ్య శాఖ, జెడీపీ, ఐసిడిఎస్, మండల పరిషత్తు, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరై ప్రజల వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.మొత్తంగా, పాతపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచే కార్యక్రమంగా నిలిచింది. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతుందన్న స్పష్టమైన సంకేతాన్ని ఈ కార్యక్రమం ఇచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఎడిటర్ వ్యూ

# హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల సంఘాన్ని కేంద్రప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకుని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'(ఎస్ ఐ ఆర్) పేరుతో తమకు ఇష్టం లేని వారి ఓటు హక్కును తొలగించేస్తోంది. 'మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం' పేరులో గాంధీజీ పేరును తొలగించేశారు. జాతిపితని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా కేంద్రంలోని పాలకపార్టీ సోదర సంస్థ భజరంగ్ నేతలు కొనియాడుతున్నారు. దేశంలో రాజ్యాంగాన్ని అనుసరించి కాకుండా, ఆర్ ఎస్ ఎష్ ఆలోచనకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో అనేక మంది ఖైదీలు విచారణకు నోచుకోకుండా, కనీసం బెయిల్ దొరక్కుండా, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. పార్కిన్ సన్ తో బాధపడుతూ, స్ట్రా గ్లాసుక్కూ డా నోచుకోని స్టాన్ స్వామి జైల్లోనే మరణించాడు. బీమా కోరే గాన్ కేసులో అరెస్టయిన ప్రజాన్యాయవాది సురేంద్ర గాడ్గింగ్ పోలీసు కస్టడీలో ఉండగానే గుండెపోటుకు గురయినా, బెయిల్ ఇవ్వకుండా ఏడేళ్ళకు పైగా జైల్లోనే నిర్బంధించారు. తొంభైశాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను అయిదు సంవత్సరాలకు పైగా జైల్లో నిర్బంధించారు. నిర్దోషిగా విడుదలైనప్పటికీ, జైల్లో పెట్టిన బాధల వల్ల ఆరు నెలలకే ఆయన మృతి చెందారు. జేఎన్ యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్ కూడా అయిదు సంవత్సరాలుగా బెయిల్ దొరకకుండా జైల్లోనే ఉన్నాడు. ప్రభుత్వ వాదనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది ఖైదీలకు బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానాలు నిరాకరిస్తున్నాయి.

ఉత్తర్ ప్రదేశ్ లోని ఉన్నవ్ గ్రామంలో పదిహేడేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసిన బీజేపీ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెగార్ కు ట్రయల్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇతనికి మాత్రం ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయ వ్యవస్థ పరువు నిలబెట్టు కోవడానికి సుప్రీం కోర్టు అతని బెయిల్ ను రద్దు చేసింది. ప్రధాన మంత్రిపైన వ్యంగ్య చిత్రం వేసిన ఒక కార్టూనిస్ట్‌ను కూడా అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా జైల్లో పెట్టారు. న్యాయస్థానాలు ఎంత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయో వీటిని బట్టి అర్థమవుతోంది. అడవుల నుంచి ఆదివాసీలను తరిమేస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలోని అడవులు, కొండలు, గనులు వంటి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేస్తోంది. మైనింగ్ జరుపుతున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆదివాసీలపై పోలీసు బలగాలతో విరుచుకుపడుతోంది. ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తున్న మావోయిస్టుల తలలకు వెలకడుతూ, 'కగార్' పేరుతో వారిని చంపేస్తోంది. మావోయిస్టులతో చర్చలు జరపండని పౌర, ప్రజాస్వామిక వాదులు చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెడుతోంది. ఇప్పటికే వందలాది మందిని చంపేసిన కేంద్ర ప్రభుత్వం, జనవరి చివరి కల్లా మావోయిస్టులను తుడిచివేస్తామని డెడ్ లైన్ కూడా పెట్టింది.

ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితుల ఇందుకు ఏమాత్రం భిన్నంగా లేవు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అప్పగించేస్తున్నారు. అమరావతిలో వ్యవసాయ భూములనే కాకుండా, ఇళ్లను కూడా స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగట్టింది. దీంతో భూములు కోల్పోయిన అన్నదాతలు గుండెపగిలి చచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వాలపై ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ అసమ్మతిని అణచివేయడానికి దేశంలో ఉన్న హక్కుల కార్యకర్తలను, మేధావులను, రచయితలను, జర్నలిస్టులను, కళాకారులను ఏళ్ల తరబడి నిర్బంధిస్తోంది. 'ఉపా' చట్టానికి మరింత పదును పెట్టి ప్రయోగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులపైన ఎన్ ఐ ఏ, సీబీఐ, ఈడి వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు ఇలా భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని గంధమనేని శివయ్య భవన్ లో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సభల్లో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , సామాజిక ఉద్యమకారిణి బేలాబాటియా, ప్రముఖ గాంధేయవాది హిమాంశుకుమార్ తదితరులు పాల్గొననున్నారు.

# 'అన్వేష'తో 2026కి శ్రీకారం... మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (జూూా–చీ1)తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు.ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన EOS`N1కు 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. "రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి" అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది.ఈ ప్రయోగంలో స్పెయిన్‌కు చెందిన ఒక స్టార్టప్ అభివృద్ధి చేసిన 'కెస్ట్రెల్ ఇనీషియల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్' (KID) అనే ఒక చిన్న రీ-ఎంట్రీ వాహనాన్ని కూడా పరీక్షిస్తున్నారు. అన్ని ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత ఇది భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోనుంది.పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్వీ–డీఎల్ వేరియంట్‌తో ఇది ఐదో ప్రయోగం. చంద్రయాన్–1, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య–ఎల్1 వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రయోగాలను పీఎస్ఎల్వీ విజయవంతంగా పూర్తి చేసింది. కాగా, గత ఏడాది మే నెలలో చేపట్టిన పీఎస్ఎల్వీ–సీ61 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైన విషయం తెలిసిందే.

## డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

కువైట్ న్యాయస్థానం మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఇద్దరు భారతీయులకు మరణ శిక్ష విధించింది. హెరాయిన్, మెథాంపె,టమైన్‌లతో పట్టుబడిన ఇద్దరికి అక్కడి న్యాయస్థానం మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ, ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టి ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని సమాచారం. ఈ మేరకు ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా, దోషులకు మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## ఖాళీ అవుతున్న హైదరాబాద్... కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- 2 పేజి తరువాయి

కుటుంబాలు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు పయనమవుతున్నాయి. ఉదయం నుంచే సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు ప్రయాణికులు పోటెత్తారు. సికింద్రాబాద్ స్టేషన్ అయితే పూర్తిగా రద్దీతో నిండిపోయింది. లగేజీలు, పిల్లలు, పెద్దలతో జనసంద్రం కనిపించింది.ఈ రద్దీని ముందుగానే అంచనా వేసిన దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే 150 స్పెషల్ ట్రైన్లను అనౌన్స్ చేసింది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, తిరుపతి వంటి ఏపీ ప్రాంతాలకు డిమాండ్ ఆకాశాన్నంటడంతో అదనపు సర్వీసులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్ పై ఒత్తిడి తగ్గించేందుకు... జనవరి 7 నుంచి 20 వరకు 27 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లలో తాత్కాలిక హాల్ట్ కల్పించారు. దీనివల్ల ఐటీ కారిడార్‌లో ఉండే ఉద్యోగులు సికింద్రాబాద్ రాకుండా

నేరుగా హైటెక్ సిటీలోనే రైలు ఎక్కే సౌకర్యం లభిస్తుంది, ఇది చాలా మందికి భారీ రిలీఫ్‌గా మారింది.

సికింద్రాబాద్ స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్న కారణంగా ప్లాట్‌ఫామ్ 10 వైపు పార్కింగ్, ఎగ్జిట్ మార్గాలు మార్చారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అదనపు సిబ్బంది, పోలీసు బలగాలను మోహరించారు. ఇక అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు తీసుకునేవాళ్లు 'రైల్ వన్' యాప్ ద్వారా టికెట్ బుక్ చేసుకుంటే 3 శాతం డిస్కౌంట్ లభిస్తుందని రైల్వే అధికారులు చెప్పారు.

## తిరుమల రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష..

- 2 పేజి తరువాయి

చేయాలని అధికారులకు సూచించారు.టీటీడీ అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముందస్తుగా భక్తుల రద్దీని అంచనా వేసుకుని ట్రాఫిక్, పార్కింగ్ , అత్యవసర టీమ్స్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.సమగ్ర బందోబస్తు పై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఘాట్ రోడ్డు వాహనాల కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను తరలించేలించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.ఇంజినీరింగ్, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, శ్రీవారి సేవకులు, వైద్య బృందాలు, ఎల్ ఈ డీ స్క్రీన్లు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కళా బృందాలు, ఎస్వీబీసీ, సోషియల్ మీడియాలో ప్రచారం ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు.

**వాహనసేవల వివరాలు :**

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం.

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం.

మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం.

మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం.

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం.

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం.

**ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు :**

రథసప్తమి వేడుకల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు ప్రత్యేక సేవలు రద్దు చేస్తున్నట్లు అదనపు ఈవో ప్రకటించారు.

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు

ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు

తిరుపతిలో జనవరి 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు.

ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

ఈ సమావేశంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ శ్రీ రామకృష్ణలతో కలిసి రథ సప్తమి రోజున భద్రత, భక్తుల రద్దీ నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు.

## నేటి నుంచి పిఠాపురంలో పవన్ కల్యాణ్ పర్యటన... సంక్రాంతి సంబరాలకు శ్రీకారం

- 2 పేజి తరువాయి

లాంఛనంగా ప్రారంభించనున్నారు.పర్యటన వివరాల ప్రకారం, గురువారం రాత్రికి పిఠాపురం చేరుకోనున్న పవన్ కల్యాణ్, శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. కళాశాల మైదానంలో జరగనున్న సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 11:30 గంటలకు నియోజకవర్గంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

ఆ తర్వాత మహోత్సవ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను, ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకిస్తారు. సాయంత్రం, ఇటీవల వర్షాలకు ముంపునకు గురైన పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటారు.ఇక తన పర్యటనలో రెండో రోజైన శనివారం ఉదయం, గొల్లప్రోలు మండలంలో పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి ఉదయం 10:30 గంటలకు కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుంటారు. జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిపై పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం వేదికగా మూడు రోజుల పాటు జరగనున్న ఈ సంక్రాంతి మహోత్సవాలను రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు.

మొదటి రోజు (జనవరి 9) హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, జానపద గీతాలు, వీర నాట్యాలు, తప్పెట గుళ్ళు, గరగల నృత్యాలు, థింసా, లంబాడీ వంటి గిరిజన, సంప్రదాయ నృత్యాలతో పాటు కూచిపూడి, భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయి.

రెండో రోజు (జనవరి 10)... తొలి రోజు ప్రదర్శనల కొనసాగింపుతో పాటు కేరళకు చెందిన సంప్రదాయ యుద్ధ కళల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇక చివరి రోజు (జనవరి 11) గ్రామీణ జానపద కళాకారుల పాటలు, సినీ మ్యూజికల్ నైట్‌తో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

## అమరావతిని జగన్ అడ్డుకోలేరు

- 2 పేజి తరువాయి

జిల్లా హెడ్‌క్వార్టర్ ఉంటుంది. ఈ వాస్తవాన్ని మరిచి జగన్ మాట్లాడుతున్నారు. ఇదే తీరుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే, ఆయనకు ఇప్పుడున్న 11 సీట్లు కూడా సున్నాకు పడిపోతాయి" అని మంత్రి నారాయణ హెచ్చరించారు.అమరావతి నిర్మాణ ప్రణాళికను వివరిస్తూ, రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా పూర్తవుతుందని, రాజధాని పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

## టేస్ట్ చాలా బాగుంది...

- 2 పేజి తరువాయి

పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక స్టాల్లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వాను చంద్రబాబు రుచి చూశారు. టేస్ట్ చాలా బాగుందని ప్రశంసించారు. దీంతో, ఆ స్టాల్ ను ఏర్పాటు చేసిన మహిళలు ఉప్పొంగిపోయారు. అనంతరం ఇతర స్టాళ్లలోని ఉత్పత్తులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

## అమెరికా నౌకలను ముంచేస్తాం... రష్యా ఎంపీ వార్నింగ్

- 2 పేజి తరువాయి

జరిగిన ఈ ఘటనపై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా తీరు ఇలాగే కొనసాగితే, వారి కోస్ట్ గార్డ్ పడవలను టార్పిడోలతో ముంచివేయాల్సి వస్తుందని రష్యా చట్టసభ సభ్యుడు ఒకరు గట్టి హెచ్చరిక జారీ చేశారు.ఐస్‌లాండ్‌కు దక్షిణంగా 190 మైళ్ల దూరంలో 'మారినెరా' అనే రష్యన్ ట్యాంకర్‌ను అమెరికా రక్షణ శాఖ, కోస్ట్ గార్డ్ సంయుక్తంగా సీజ్ చేశాయి. ఈ ఆపరేషన్‌కు బ్రిటన్ కూడా సహకరించింది. హెలికాప్టర్ ద్వారా నౌకపైకి దిగిన అమెరికా మెరైన్ల సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో, జెండా లేని 'ఎం/టీ సోఫియా' అనే మరో నౌకను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్ గార్డ్ విడుదల చేసింది.ఈ ఘటనపై రష్యా ఎంపీ అలెక్సీ జురావ్లెవ్ తీవ్రంగా స్పందించారు. "ఏం చేసినా శిక్ష పడదన్న ధీమాతో అమెరికా ఉంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తే సైనిక దాడులకు సిద్ధంగా ఉండాలి. అవసరమైతే అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచేయాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. ఈ చర్యను 'సముద్రపు దోపిడీ' అని రష్యా అధికారులు అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ సముద్ర చట్టాలను ఉల్లంఘించడమేనని రష్యా రవాణా శాఖ ఖండించింది.

వెనెజువెలా చమురు ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలను అమలు చేయడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆంక్షలను తప్పించుకోవడానికి వెనెజువెలా, ఇరాన్ వంటి దేశాలు ఉపయోగిస్తున్న 'షాడో ఫ్లీట్' నౌకలను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ తాజా ఘటనతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

## తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలి

- 2 పేజి తరువాయి

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. తిలక్ వర్మకు అత్యవసర శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో లోకేశ్ స్పందించారు. "తిలక్ వర్మ త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. కఠిన సమయాలే నిజమైన ఛాంపియన్లను పరీక్షిస్తాయి. నువ్వు మునుపటి కంటే మరింత బలంగా తిరిగి వస్తావన్న నమ్మకం నాకుంది" అని లోకేశ్ పేర్కొన్నారు.విజయ్ హజారే ట్రోఫీ కోసం రాజ్‌కోట్‌లో ఉన్న తిలక్ వర్మకు బుధవారం ఉదయం తీవ్రమైన కడుపునొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్కానింగ్ అనంతరం వైద్యులు అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీఱ) వైద్య బృందంతో సంప్రదింపులు జరిపిన తర్వాత శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.ఈ శస్త్రచికిత్స కారణంగా తిలక్ వర్మ, న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు పూర్తిగా దూరం కానున్నాడు. అంతేకాకుండా, ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లోనూ అతను ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ పరిణామం క్రీడాభిమానులను ఆందోళనకు గురిచేసింది.

# 15 బంతుల్లోనే సర్ఫరాజ్ హాఫ్ సెంచరీ.. విజయ్ హజారే చరిత్రలో ఆల్ టైమ్ రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా టెస్ట్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ తనలోని విశ్వ రూపాన్ని బయటపెట్టాడు. తనను టెస్ట్ క్రికెటర్ గా చూసే వారికందరికి దిమ్మ తిరిగే షాక్ ఇచ్చాడు. వన్డే ఫార్మాట్ లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని ఆల్ టైం రికార్డ్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. గురువారం (జనవరి 8) పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో సర్ఫరాజ్ విధ్వంసకర బ్యాటింగ్ తో చెలరేగాడు. ఈ మ్యాచ్ లో అభిషేక్ శర్మ వేసిన ఓవర్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో ఏకంగా 30 పరుగులు రాబట్టాడు. ఓవరాల్ గా 20 బంతుల్లోనే 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 62 పరుగులు చేసి ఔటయ్యాడు.

విజయ్ హజారే ట్రోఫీలో 15 బంతుల్లో హాఫ్ సెంచరీ ఆల్ టైం రికార్డ్ కావడం విశేషం. అంతకముందు ఈ రికార్డ్ బరోడాకు చెందిన అథీత్ సేథ్ పేరిట ఉంది. అథీత్ 2020-21 సీజన్ లో ఛత్తీస్ ఘడ్ పై 16 బంతుల్లో ఈ ఘనత సాధించగా.. తాజాగా సర్ఫరాజ్ ఈ రికార్డ్ బ్రేక్ చేసి చరిత్ర సృష్టించాడు. 2026 ఐపీఎల్ మినీ వేలంలో సర్ఫరాజ్ ను చెన్నై సూపర్‌కింగ్స్ దక్కించుకుంది. తొలి రౌండ్ వేలంలో సర్ఫరాజ్‌ను ఎవరూ తీసుకోలేదు. కానీ రెండో రౌండ్‌లో సీఎస్కే అతన్ని బేస్‌ప్రైస్ రూ. 75 లక్షలకు సొంతం చేసుకుంది. ప్రస్తుతం టీమిండియా టెస్ట్ జట్టులో స్థానం కోసం పోరాడుతున్నాడు.

2023లో చివరిసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్ మ్యాచ్ ఆడిన సర్ఫరాజ్‌ను తర్వాతి రెండు సీజన్లలో ఎవరూ తీసుకోలేదు. డొమెస్టిక్ క్రికెట్‌లో మెరుగైన పెర్ఫామెన్స్ చేసినా.. టీమిండియాకు ఎంపిక కాలేదు. దాంతో అతని ఇంటర్నేషనల్ కెరీర్ గందరగోళంలో పడింది. గత ఐపీఎల్ ఎడిషన్లలో సర్ఫరాజ్ బెంగళూరు, పంజాబ్, ఢిల్లీకి ఆడాడు. ఇక టీమిండియా తరఫున ఆరు టెస్ట్‌లు ఆడిన సర్ఫరాజ్ 37.10 సగటుతో 371 రన్స్ చేశాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే సర్ఫరాజ్ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకుండా పోయింది.

అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో ముంబైపై పంజాబ్ ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ ముంబై బౌలర్ల ధాటికి కేవలం 216 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో ముంబై 215 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ ఖాన్ (62), శ్రేయాస్ అయ్యర్ (45) తప్ప మిగిలిన వారు విఫలమయ్యారు.

# విజయంతో వీడ్కోలు.. కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడేసిన ఆసీస్ దిగ్గజ క్రికెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్, టెస్ట్ స్పెషలిస్ట్ ఉస్మాన్ ఖవాజా తన అంతర్జాతీయర్ క్రికెట్ ను ముగించాడు. యాషెస్ లో భాగంగా గురువారం (జనవరి 9) ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో ఖవాజా తన చివరి ఇన్నింగ్స్ ఆడేశాడు. వారం క్రితమే సిడ్నీ టెస్ట్ తన చివరిదని చెప్పిన ఈ ఆసీస్ ఓపెనర్.. గురువారం మ్యాచ్ ముగిసిన తర్వాత గుడ్ బై చెప్పాడు. ఖవాజా తన చివరి ఇన్నింగ్స్ లో 6 పరుగులు మాత్రమే చేసి జోష్ టంగ్ బౌలింగ్ లో బౌల్డయ్యాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో 17 పరుగులతో సరిపెట్టుకున్నాడు. మ్యాచ్ లో తాను రాణించకపోయినా ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించి ఖవాజాకు గ్రాండ్ గా వీడ్కోలు పలికాడు. కెరీర్ మొత్తం ఓపెనర్ గా గుర్తింపు తెచ్చుకున్న ఖవాజా.. తన చివరి మ్యాచ్ లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. మ్యాచ్ తర్వాత ఈ ఆసీస్ ఓపెనర్ తన ఫ్యామిలీతో గ్రౌండ్ లో చివరిసారిగా కాసేపు సరదాగా గడిపాడు. ఇరు జట్లు ఖవాజాకు గార్డ్ ఆఫ్ హానర్ తో గౌరవించారు. ఆస్ట్రేలియా తరపున 15 ఏళ్ళ టెస్ట్ క్రికెట్ ఆడి స్టార్ ఓపెనర్ గా పేరొందిన ఉస్మాన్.. తన చివరి ఇన్నింగ్స్ లో ఔటైన తర్వాత ఎమోషనల్ అయ్యాడు. ఇప్పటికే వార్నర్ రూపంలో ఆసీస్ ఓపెనర్ సేవలను కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా ఖవాజా రిటైర్మెంట్ తో ఆసీస్ ఎవరిని రీప్లేస్ మెంట్ చేస్తుందో చూడాలి. ఖవాజా చిన్నతనంలో ఇస్లామాబాద్ నుండి ఆస్ట్రేలియాకు వలస వచ్చాడు. తాను ఒక ముస్లీమ్ గా ఆస్ట్రేలియా జట్టులో స్థానం సంపాదించడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. 2011లో తొలిసారి ఆస్ట్రేలియా తరపున ఖవాజా టెస్ట్ అరంగేట్రం చేశాడు. అవకాశం వచ్చినప్పుడల్లా ఖవాజా తనను తాను నిరూపించుకొని జట్టులో తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు. 39 ఏళ్ళ ఈ ఆసీస్ ఓపెనర్ ఓవరాల్ గా 88 టెస్టులు ఆడాడు. 42.66 యావరేజ్ తో 6229 పరుగులు చేశాడు. వీటిలో 16 సెంచరీలు.. 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన తొలి టెస్ట్ సిడ్నీలో ఆడిన ఖవాజా.. చివరి టెస్ట్ కూడా అక్కడే ఆడి విజయంతో ముగించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే గురువారం (జనవరి 8) ఇంగ్లాండ్ తో ముగిసిన ఐదో టెస్టులో 5 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి 4-1 తేడాతో యాషెస్ ను తమ ఖాతాలో వేసుకుంది. ఇంగ్లాండ్ విధించిన 160 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్లకు కోల్పోయి ఆస్ట్రేలియా అలవోకగా ఛేజ్ చేసింది. తొలి మూడు టెస్టుల్లో ఆస్ట్రేలియా గెలిస్తే.. నాలుగో టెస్ట్ లో ఇంగ్లాండ్ గెలిచింది. తాజాగా ముగిసిన ఐదో టెస్టులో ఆస్ట్రేలియా గెలిచి 4-1 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్ లో సెంచరీ కొట్టిన హెడ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. సిరీస్ మొత్తం బౌలింగ్ తో చెలరేగిన స్టార్క్ కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

# గోల్డెన్ ఛాన్స్ ఎవరికి: వరల్డ్ కప్‌కు తిలక్ డౌట్.. రేస్‌లో ముగ్గురు క్రికెటర్లు

**టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ గాయపడ్డాడు. డొమెస్టిక్ క్రికెట్ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్నప్పుడు ఈ హైదరాబాద్ క్రికెటర్ కు గజ్జల్లో గాయమైంది. తిలక్ ను హాస్పిటల్ సర్జరీ చేయడంతో మూడు నుంచి నాలుగు వారాల పాటు రెస్ట్ అవసరం. దీంతో స్వదేశంలో జనవరి 21 నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్ కు తిలక్ వర్మ దూరమయ్యాడు. వరల్డ్ కప్ ముందు టీమిండియాకు ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పుకోవాలి. ఒకవేళ వరల్డ్ కప్ సమయానికి ఈ తెలుగు కుర్రాడు ఫిట్ గా లేకపోతే అతని స్థానంలో ఎంపిక కావడానికి రేస్ లో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. వారెవరో ఇప్పుడు చూద్దాం..**




**హైదరాబాద్ పెన్ పవర్:** తిలక్ వర్మ స్థానంలో ఎంపిక కావడానికి ప్రధానంగా రేస్ లో ఉంది శ్రేయాస్ అయ్యర్. ప్రస్తుతం శ్రేయాస్ అయ్యర్ పూర్తి ఫిట్ నెస్ సాధించాడు. ఇటీవలే జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో ఆడి ఫామ్ తో పాటు ఫిట్ నెస్ ను నిరూపించుకున్నాడు. అయ్యర్ కూడా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కావడంతో తిలక్ వర్మ స్థానంలో ఛాన్స్ దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ లో 600 పైగా పరుగులు చేసి సత్తా చాటాడు. పరిస్థితులకు తగ్గట్టుగా బ్యాటింగ్ చేయడంతో పాటు దూకుడుగా ఆడగలడు. అయ్యర్ అనుభవం కూడా ఇండియాకు కలిసొస్తుంది.

**శుభమాన్ గిల్:**

పేలవ ఫామ్ తో టీమిండియా జట్టులో స్థానం కోల్పోయిన శుభమాన్ గిల్ కు మరోసారి భారత జట్టులో అవకాశం దక్కేలా ఉంది. గిల్ క్లాస్ ప్లేయర్. ఒక్కసారి ఫామ్ లోకి వస్తే ఈ పంజాబ్ ప్లేయర్ ను ఆపడం కష్టం. సౌతాఫ్రికాతో సిరీస్ వరకు జట్టులో వైస్ కెప్టెన్ గా కొనసాగిన గిల్ చెత్త ఫామ్ తో అనూహ్యంగా జట్టులో స్థానం కోల్పోయాడు. ఇప్పుడు తిలక్ వర్మకు గాయం కావడంతో ఆ స్థానంలో గిల్ ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఓపెనర్ కావడం గిల్ కు మైనస్ గా మారింది.

**రిషబ్ పంత్:**

టెస్ట్ క్రికెట్ లో అద్భుతంగా రాణిస్తున్న రిషబ్ పంత్.. కొంతకాలంగా భారత వన్డే, టీ 20 జట్టులో స్థానం దక్కించుకోలేకపోతున్నాడు. అయితే ఇప్పుడు గిల్ ముందు సువర్ణావకాశం. తిలక్ వర్మ గాయపడడంతో భారత జట్టులో ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయగలగడం.. వికెట్ కీపింగ్ లాంటి విషయాలు పంత్ కు అడ్వాంటేజ్ గా మారింది. 2024 టీ20 వరల్డ్ కప్ లో పంత్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేసి పర్వాలేదనిపించాడు. ప్రస్తుతం ఫామ్ లో లేకపోయినా భారత జట్టు యాజమాన్యం అతనిపై నమ్మకముంచే అవకాశం ఉంది.



మిషా నారంగ్ చిక్ బ్రౌన్ క్రాప్ టాప్‌తో అభిమానులను ఆశ్చర్యపరిచింది

# తెలివైన నిర్ణయం.. బయటపడ్డ రామ్!



సాధారణంగా దర్శక రచయితలు ఒక కథను రాసుకునేటప్పుడు అందులో ఫలానా హీరో హీరోయిన్లను ఊహించుకుంటూ ఆ పాత్రలు రాస్తారు. ఆ తర్వాత ఆయా హీరోల వద్దకు ఆ స్క్రిప్ట్ వెళ్తే నచ్చితే ఓకే చేస్తారు లేకపోతే రిజెక్ట్ చేస్తారు. ఓకే చేసిన సినిమా డిజాస్టర్ గా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. మరి కొంతమంది ఆ పాత్రల నుండీ తప్పించుకున్నాక .. ఆ సినిమా హిట్ అయింది అంటే అయ్యో ఈ సినిమాని వదులుకున్నామే అని బాధపడితే.. ఇంకొంత మంది ఆ సినిమా డిజాస్టర్ అయితే మంచి పని అయింది అని ఊపిరి పీల్చుకుంటారు. ఇకపోతే ఇక్కడ హీరో రామ్ మాత్రం తెలివైన నిర్ణయం తీసుకొని విమర్శల నుంచి బయటపడ్డారు మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.

ప్రముఖ డైరెక్టర్ కిషోర్ తిరుమల తాజాగా రవితేజ తో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే చిత్రానికి దర్శకత్వం వహించారు. జనవరి 13న ఈ సినిమా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గరపడిన నేపథ్యంలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టిన ఈయన పలు విషయాలను చెబుతూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ క్రమంలోనే రఘువరన్ బీటెక్ సినిమా తెలుగులో రామ్ పోతినేని హీరోగా రీమేక్ చేయాలని భావించారని, అయితే చివరి నిమిషంలో నిర్మాతలు ఈ ప్రాజెక్టును వదిలేసి డబ్బింగ్ మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రఘువరన్ బీటెక్ తెలుగు డబ్బింగ్ వెర్షన్ కు సంభాషణలు రాసిన దర్శకుడు కిషోర్ తిరుమల అసలు కథను తెలిపారు.కిషోర్ తిరుమల మాట్లాడుతూ..“ రఘువరన్ బీటెక్ చిత్రాన్ని మొదట తెలుగులో రీమేక్ చేయాలనుకున్నారు. అదే సమయంలో నేను శైలజా కి కూడా నాకు ఆమోదం లభించింది. అయితే నేను శైలజ చిత్రంతోనే నేను ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాను. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయం అందుకుంది. అటు రఘువరన్ బీటెక్ సినిమా కూడా మంచి విజయం సాధించింది. తెలుగు ప్రేక్షకులు ధనుష్ ను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఆయన వెంటనే స్టార్ గా మారడానికి వీలు కల్పించారు.అయితే దీనిని రామ్ రీమేక్ చేసి ఉంటే ఇంత విజయవంతం అయ్యేది కాదు. ఎందుకంటే ఒరిజినల్ కి రీమేక్ కి మధ్య స్పష్టమైన తేడాలు తలెత్తేవి. అదృష్టవశాత్తు రామ్ తెలివిగా ఈ సినిమా నుండీ వెనక్కి తగ్గి విమర్శల నుండి తప్పించుకున్నాడు అంటూ కిషోర్ తిరుమల చెప్పుకొచ్చారు ఇకపోతే ఆ తర్వాత కిషోర్ తిరుమల రామ్ తో ఉన్నది ఒకటే జిందగీ సినిమా చేశారు.



ప్రకృతి పావని: టాలెంట్, బ్యూటీ & ఇన్‌స్టాగ్రామ్ చార్మ్ కంబైన్డ్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965